## CSE students were selected in HCL




Paper clips:

# హెచ్‌సీఎల్‌లో చలపతి విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల ఛైర్మన్ వైవీ ఆంజనేయులు

లాం(తాడికొండ) ఫిబ్రవరి 28: హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కంపెనీలో లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలకు ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.చంద్రశేఖర్ గురువారం తెలిపారు. గన్నవరం మేధాటవర్స్‌లో జరిగిన ఇంటర్వ్యూలకు 400మంది హాజరుకాగా చలపతి విద్యార్థులు సీ.హెచ్.నీహారిక, ఆర్.స్రవంతిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి నెలకు రూ.30వేలు వేతనం లభిస్తుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులను కళాశాల ఛైర్మన్ వై.వీ. ఆంజనేయులు, డైరక్టర్ డీ.వినయ్‌కుమార్, ప్రాంగణా ఎంపికల అధికారి ప్రొఫెసర్ కే.మల్లిఖార్జునరావు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## చలపతి ఫార్మసీలో ప్రాంగణ ఎంపికలు

లాం చలపతి ఫార్మసీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ ల్యాబో రేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మసీ విద్యార్థులకు గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారని ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు తెలిపారు. 113మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా 40మంది ఎగ్జిక్యూటివ్ ట్రైనీలుగా ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను కళాశాల ఛైర్మన్ వై.వీ.ఆంజనేయులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి Fri, 01 March 2019
https://epaper.andhrajyothy.com/c/37192327